తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం | 12 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :



## నియోజకవర్గ అభివృద్దే తన
# అంతిమ ధ్యేయం

### రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ఆగస్టు 11 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర, సంతులిత అభివృద్దే తన ప్రధాన ధ్యేయమని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ముందుకు సాగుతానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో 15.83 కోట్ల రూపాయల నిధుల అంచనా వ్యయంతో ప్రభుత్వం చేపట్టనున్న సిసి రోడ్లు, వరద నీటి కాలువల నిర్మాణపు పనులకు సోమవారం ఆయా కాలనీల నాయకులు, అసోసియేషన్ ప్రతినిధుల తోకలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పలు శంకుస్థాపనలు గావించారు. ప్రధానంగా డివిజన్ పరిధి వెంకట్ రెడ్డి కాలనీలో 3.17 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించ తలపెట్టిన వరదనీటి కాలువ పనులకు, 50 లక్షల రూపాయల అంచనాతో రైల్వేహార్ కాలనీలో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు, 1.40 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పాపి రెడ్డి కాలనీ పరిధిలో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు,

➢ లోపలి పేజీలో..



## ఉప్పల్‌లో వరంగల్ రహదారి నిర్మాణం, మరమ్మతు బాధ్యతలను జీహెచ్ఎంసీకి అప్పగించండి

### ఎలివేటెడ్ కారిడార్‌తో ఉప్పల్ మార్గం అధ్వాన్నంగా మారింది

### మంత్రి వెంకట్‌రెడ్డిని కోరిన పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్ ఆగస్టు 11 (జనం సాక్షి):** ఉప్పల్,నారపల్లి వరకు చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగంగా సాగడం లేదని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పనులు చేపట్టి ఏడు సంవత్సరాలు అయినప్పటికీ ఎక్కడి పనులు అక్కడనే ఉన్నాయన్నారు.ఈ పనుల కారణంగా ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి తీవ్రంగా దెబ్బతిని అధ్వాన్నంగా తయారయి నిత్యం రాకపోకలకే కాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. వరంగల్ జాతీయ రహదారి కావడంతో ప్రతిరోజూ వేలాది మంది నివాసితులు, ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులు ఈ మార్గం గుండానే రాకపోకలను రాగిస్తున్నట్టుగా చెప్పారు.ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.సోమవారం పరమేశ్వర్‌రెడ్డి ,వజ్రేష్ యాదవ్ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందచేశారు.ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి పరిస్థితి దారుణంగా తయారు అయిందన్నారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ రింగురోడ్డు నుంచి నల్లచెరువు వరకు రహదారి నిర్మాణం లేదా మరామ్మతు పనులను జీహెచ్ఎంసీ చేసేలా ఆర్ అండ్ బీ నుంచి ఎన్ఓసీ ఇప్పించాలని పరమేశ్వర్‌రెడ్డి కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు ఫోన్ చేసినట్టుగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.కారిడార్ విషయాన్ని పక్కన పెట్టి వెంటనే రోడ్డు నిర్మాణం,కావాల్సిన మరమ్మతులను చేపట్టాలని ఆదేశించారని పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు.



### మొక్కలు నాటి పరిరక్షించాల్సిన
## బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది
### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, ఆగస్టు11(జనం సాక్షి) : మొక్కలు నాటి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం నార్సింగి పురపాలక సంఘంలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా కోకాపేట చెరువు వద్ద వనమహోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ హాజరైన మొక్కలు నాటారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలు సమస్త జీవులకు, మానవ మనుగడకు, జీవనాధారమని అలాంటి మొక్కలను ప్రతి ఒక్కరు నాటి పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే అన్నారుఈ కార్యక్రమంలో కమిషనర్ టి. కృష్ణమోహన్ రెడ్డి, మేనేజర్ నాగేంద్రబాబు, డిఈ నరేష్, ఏఈ శ్రీనివాస్, జే ఓ కృష్ణయ్య, ప్రజా నాయకులు ముంగి జయపాల్ రెడ్డి గండిపేట మండల అధ్యక్షుడు కె.అశోక్ యాదవ్, గుడి మల్కాపూర్ చైర్మన్ మల్లేష్, నరసింహా మాజీ కౌన్సిలర్లు విజయబాబు, అమరేందర్ రెడ్డి, శివారెడ్డి, నాయకులు శ్రీనివాస్, కిరణ్, చంద్రశేఖర్ రెడ్డి, గండి అయ్యా, వార్డు అధికారులు ఎన్జీవో వారు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# దంచి కొట్టిన వర్షం

- బొంరాస్ పేట మండలంలో 77.2 మి.మీ వర్షపాతం నమోదు
- మత్తడి దూకిన ఏర్పుమళ్ళ కాకరవాని ప్రాజెక్టు
- వరద ఉధృతికి బురాన్ పూర్ నుండి మదనపల్లికి రాకపోకలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**బొంరాస్ పేట,ఆగస్టు 11 (జనం సాక్షి):** మండల వ్యాప్తంగా ఆదివారం రాత్రి నుండి సోమవారం ఉదయం తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలోని ఏర్పుమళ్ళ కాకరవాని ప్రాజెక్టు మరోసారి మత్తడి దూకింది. మత్తడి దూకడంతో ఆయా గ్రామాల జాలరులు చేపల వేటలో నిమగ్నమయ్యారు. ప్రాజెక్టు అందాలను తిలకించేందుకు పర్యాటకులు వచ్చారు. మరోవైపు బురాన్ పూర్ గ్రామ శివారులోని చిన్నవాగు ప్రాజెక్టు అలుగు పారడంతో నీరు దిగువకు చేరి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా బురాన్ పూర్ శివారులో నిర్మిస్తున్న కల్వర్టు సమీపంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు వరద ఉధృతికి

➢ లోపలి పేజీలో..

## ఉప్పల్ ప్రధాన రహదారినీ పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్ ఆగస్టు 11 (జనంసాక్షి):** ఉప్పల్ బస్సు స్టాండ్ నుండి నల్ల చెరువు కట్ట వరకు గుంతల మయం ఐన రోడ్లు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా వాహన దారులు వర్షంలో ఉప్పల్ ప్రధాన రహదారి అతలాకుతలం కావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రోడ్డు నీ పరిశీలించారు. గుంతలను పుడ్చి వేయాలని అధికారులకు సూచించారు .అధికారులు వెంటనే చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హెూమ్స్ కాలనీ సిసి రోడ్స్ ప్రారంభించిన కోలన్ హనుమంత రెడ్డి

**నిజాంపేట్ ఆగస్టు 11 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని శ్రీ హెూమ్స్ కాలనీ 1 ఏ, 2బి సీసీ రోడ్స్ పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొ రేషన్ ఫండ్స్ నుంచి 20 లక్షల ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి సోమవారం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథు లుగా పాల్గొన్నారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి, 18 డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, గోంగుల జిత్తు, 18 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, రాజేందర్, అంజయ్య గౌడ్ , విజయ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**నిజాంపేట్ ఆగస్టు 11(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, వివిధ కాలనీల సభ్యులు, సోమవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. అలాగే బౌరంపేట్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల బాబుగ పుట్టిన రోజు సందర్భంగా ఎమెల్సీ ని పూల బోకె ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామంతపూర్‌లో పర్యటించిన కార్పొరేటర్



**ఉప్పల్ ఆగస్టు 11 (జనంసాక్షి):** రామంతపూర్ సత్యనగర్ ప్రాంతంలో డ్రైనే జీ సమస్య ఉందని స్థానికులు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కార్పొరేటర్ అధికారులతో కలిసి సత్య నగర్, శ్రీనగర్ కాలనీ, భవాని నగర్లలో పర్యటించారు. సత్య నగర్‌లో డ్రైనేజీ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, మిగతా పనులు కూడా త్వరలో మొదలవుతాయని ఆమె హామీ ఇచ్చారు.

# దేశభక్తి జాతీయత భావాలను పెంపొందించాలి

- మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి




**కాప్రా, ఆగస్టు11 (జనంసాక్షి):** దేశభక్తిని జాతీయత భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఏర్పాటు చేశామని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ కీ ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, ఎమ్మెల్యే కాంటెస్టెంట్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, హాజరై , నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి హర్ ఘర్ తిరంగా ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దేశభక్తిని, జాతీయత భావాన్ని పెంపొందించే ఉద్దేశంత ఈ ర్యాలీ ఏర్పాటు చేయబడింది. ప్రతి ఒక్కరు దేశభక్తి ఉత్సాహంతో ఈ ర్యాలీలో అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు, రాష్ట్ర, జిల్లా మున్సిపాలిటీ పదాధికారులు, శక్తి కేంద్ర ఇన్చార్జీలు, బూత్ అధ్యక్షులు , వివిధ కాలనీ అసోసియేషన్లు, యువజన సం ఘాలు, మహిళా సంఘాలు, మన త్రివర్ణ పతాకాన్ని గౌరవిస్తూ, దేశభక్తి భావాన్ని మరింత బలపరచే ఈ ర్యాలీలో ప్రతిఒక్కరు ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేద రోగులకు ఎంతో ఉపయోగకరం

- మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి




**మోమిన్ పేట ఆగస్టు 11(జనంసాక్షి):** నిరుపేద రోగులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం మోమిన్ పేట మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ మరియు వికారాబాద్ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక దృష్టి పెట్టి మోమిన్ పేట్ మండలానికి సంబంధించిన 32 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరు చేశారు పేదలకు వరం అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి మోమిన్ పెట్ మండలం లోని వివిధ గ్రామాలకు సంబంధించిన 32 మంది లబ్ధి దారులకు రూపాయలు 17, 25,000 విలువ గల చెక్కులు మండల అధ్యక్షులు శంకర్ యాదవ్ అధ్యక్షతన మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోసిగి సురేందర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ హే రాజ్ మండల కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు



**శామీర్ పేట (జనంసాక్షి):** శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో శివ కేశవులను ఎంతో నిష్టతో ఆరాధిస్తారు. ఇందులో భాగంగా శ్రావణ సోమవారం పురస్కరించుకొని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం హారతి, మంత్రపుష్పం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**కొడంగల్ ,ఆగస్టు 11(జనంసాక్షి) :**కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం పరిధిలో గల నంద్యా నాయక్ తండా గ్రామానికి చెందిన అజయ్ తండ్రి పేరు బాల్య నాయక్ కు సీఎం రిలీఫ్ ఫండ్ 50000 అదే గ్రామానికి చెందిన వాలీబాయి భర్త పేరు రాము నాయక్ కు 45000 రూపాయలు చెక్కులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, రెడ్యా నాయక్, జర్నలిస్టు రమేష్ నాయక్, రామునాయక్, బాల్య నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

- గ్రామ శాఖ అధ్యక్షుడిగ సామ సంతోష్ ముదిరాజ్ ఎన్నిక



**యాచారం, ఆగస్టు 11 (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో సోమవారం ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగ సామ సంతోష్ ముదిరాజ్ , ఉపాధ్యక్షుడిగా మాదారం యాదగిరి ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శిగా భాషామోని లింగం ముదిరాజ్ ,కార్యవర్గంలో సామ రాఘవేందర్ , నూకం శ్రీనివాస్ , నూకం యాదగిరి, సామ బాలకృష్ణ ముదిరాజ్ , సామ రఘు ముదిరాజ్ , నూకం రామస్వామి, గుండెమోని గణేష్ ముదిరాజ్ లను ఎన్నుకున్నారు. కమిటీనిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సామ సంతోష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్‌ల ఐక్యత కోసం కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సామ రాములు, నూకం యాదగిరి, సామ బాలకృష్ణ,సామ బాలరాజ్, నూకం మహేందర్, భాషమోని యాదగిరి, మేకం శంకర్, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్, స్టైల్ అవార్డ్స్ సౌత్-25

**ఖైరతాబాద్, ఆగస్ట్ 11 (జనంసాక్షి) :** నగరంలోని బంజారాహిల్స్ హెూటల్ రెసిడెన్షియల్ పార్క్ పార్క్ హయత్‌లో యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ అండ్ స్టైల్ అవార్డ్స్ సౌత్-25 యొక్క తొలి ఎడిషన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సౌత్ ఇండియా వినోద పరిశ్రమ యొక్క ఆకర్షణీయ మైన, స్టైలిష్ వ్యక్తిత్వాలను గౌరవించడంలో కొత్త అధ్యాయాన్ని గుర్తించిందని వరల్డ్‌వైడ్ మీడియా డైరెక్టర్, జేఈఎన్ఎల్, బీసీసీఎల్ టీవీ, డిజిటల్ నెట్‌వర్క్ సిఇఒ రోహిత్ గోపాకుమార్ చెప్పారు. సినిమా రంగంతో పాటు ఫ్యాషన్ రంగాలకు చెంది న ప్రతిభావంతులైన కళాకారులను గౌరవించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. దేశంలోని పలు నగరాల్లో విజయవం తమైన తర్వాత దక్షిణాదిన తొలిసారిగా ఫిలింఫేర్ గ్లామర్ స్టైల్ అవార్డ్స్ సౌత్ ను విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఈ ప్రయాణంలో యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ భాగస్వామిగా ఉం డటం ఎంతో ఉపయోగంగా నిలిచిందన్నారు. ఫిలింఫేర్ ఎడిటర్ ఇన్ చీఫ్ జితేష్ పిళ్ళై మాట్లాడుతూ తాము ఈవెంట్‌లతో దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్ళామన్నారు. ఈ సమయంలో హైదరాబాద్‌లో మొట్ట మొదటిసారిగా ముందుకు వెళ్ళేటప్పుడు అందరి మద్దతు కోసం ఎదురు చూస్తున్నామని అన్నారు. యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ ఛైర్మన్ ప్రదీప్ స్తేథి, డాక్టర్ అరిక బన్సాల్ మాట్లాడుతూ యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ వద్ద, టామ ఖచ్చితమైన, కళాత్మకత, ఆవిష్కరణల ద్వారా జుట్టు పునరుద్ధరణలో గ్లోబల్ స్టాండర్డ్స్‌ను ఏర్పా టు చేసామన్నారు. తొలి ఎడిషన్ ఫిల్మ్ ఫేర్ గ్లామర్, స్టైల్ అవార్డ్స్ సౌత్-25 యొక్క ఎడిషన్ ఆ స్ఫూర్తికి సరైన వేడుక అని, ఈ భాగస్వామ్యం మాకు ఒక మైలురాయి క్షణాన్ని సూచిస్తుందని చెప్పారు. అనూజ్ చార్ వింధ్య విశాకా వ్యాఖ్యా తలుగా వ్యవహరించిన ఈ ఫిలింఫేర్ అవార్డుల కార్యక్రమంలో ప్రముఖ హీరో చిరంజీవితో పాటు, అల్లు అర్జున్ తదితరులకు అవార్డులు ప్రధానం చేశారు. మ్యాన్ ఆఫ్ స్టైల్, ఇయర్ హాటెస్ట్ స్టార్ ఆఫ్‌ది



ఇయర్(మేల్‌క్యాటగిరిలో) పొందారు. ప్రముఖ హీరోయిన్ రాషి ఖన్నా, ఆకర్షణీయమైన యూత్ ఐకాన్(ఫిమేల్ కేటగిరి), స్టైల్ ఐకాన్ అవార్డులు అందుకున్నారు. ఇతర నటులు, టెక్నీషియన్స్ అడవి శేష్, మాలావికా మోహానన్, సిద్ధార్థ్ అదితి రావు హైదారీలు, ప్రగ్యా జైస్వాల్, లక్ష్మి మంచు, సం దీప్ కిషన్, భాగ్యశ్రీ, సుధీర్ బాబు, అనిల్ రావి పూడి, నాగ వామ్సీ, చిన్మయి శ్రీపాద, దేవి ప్ర సాద్‌ను, అల్లుశిరీష్, సాయిధరం తేజ్, విజయ్ దేవరకొండ, నవీన్ పొలిషెట్టి అవార్డులు అందుకున్నారు.

# కోకాపేట్ కొత్త చెరువులో వనమహెూత్సవం

- జీఈఎఫ్ ఇండియా ఆధ్వర్యంలో పచ్చదనం, చెరువు పునరుద్ధరణకు అడుగులు

**ఖైరతాబాద్, ఆగస్ట్ 11 (జనంసాక్షి) :** ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తయారీదారులు జెమినీ ఎడిబు ల్స్ అండ్ ఫాట్స్ ఇండియా లిమిటెడ్(జీఈఎఫ్ ఇండియా) తమ సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా, హెచ్ఎండిఏ, తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ (టీఎస్ఐజి-తెలంగాణ ప్రభుత్వ సిఎస్ఆర్ విభాగం ), సంబంధిత ప్రభుత్వ విభాగాలు, ధ్రువంశ్ ఎన్జీవో తో కలిసి, కోకాపేట్‌లోని కొత్త చెరువులో వనమహెూ త్సవం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చెరువు చుట్టూ ఔషధ వృక్షాలను నాటి, పరిసరాల పచ్చ దనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ వనమ హెూత్సవాన్ని ప్రారంభించి, ఔషధ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పునరుద్ధరణ పనులు ప్రారంభమైన తర్వాత నీటి నాణ్యత గణనీయంగా మెరుగు పడిందన్నారు. స్థానిక వృక్షజాలం, జంతుజాలం పునరుద్ధరించ బడుతున్నాయని అన్నారు. పక్షుల రాక పెరిగి పర్యావరణం పునరుజ్జీవిస్తోందన్నారు. ఇది మన అందరి కృషికి



నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా నర్సింఘి మున్సిపాలిటీ కమిషనర్ టి.కృష్ణమోహన్ రెడ్డి, టీఎస్ఐజి డైరెక్టర్ అర్చన సురేష్, లేక్ ప్రొటెక్షన్ సెల్ అధికారి కృష్ణారావు, జీఈఎఫ్ ఇండియా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ అక్షయ్ చౌదరి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్(సేల్స్, మార్కెటింగ్) పి.చంద్రశేఖర రెడ్డి, ధ్రువంశ్ ప్రతినిధి మాధులిక చౌధరి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్ జన్మదిన వేడుకలు



**మోమిన్ పేట ఆగస్టు 11(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి శివారెడ్డి పేట కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఇక్బాల్ అహ్మద్ ఆయన అనుచరులతో కలిసి కేక్ కట్ చేసి గజమాలతో సన్మానం చేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు నిరంతరం రాజకీయాల్లో ప్రజల పక్షాన ఉండి ప్రజాసేవ చేస్తూ దైవచించిన కార్యక్రమాల్లో కూడా ముందుండి నడిపిస్తున్న కిషన్ నాయక్ మరెన్నో పదవులు అలంకరించి ప్రజాసేవకు పాటుపడాలని ఆయన సూచించారు పిలిస్తే పలికే అన్నగా నిరుపేదల పాలిట దైవమైన కిషన్ నాయక్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవితం గడపాలని ఆయన కొన్ని ఆడారు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పరశురాం నాయక్ తో పాటు కిచెన్ నాయక్ అభిమానులు సయ్యద్ ఇక్బాల్ అహ్మద్ అనుచరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందు ఉత్సవ కమిటీలో కోశాధికారిగా

- రొంపల్లి సంతోష్ కుమార్
- ఘనంగా సన్మానించిన మిత్ర బృందం



**తాండూరు అగస్టు 11(జనంసాక్షి):** పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ముద్దు బిడ్డ యువనాయ కులు, సామాజిక వేత్త రొంపల్లి సంతోష్ కుమార్‌కు మిత్రబృందం మరియు వివిధ సంఘాల సభ్యులు ఘనంగా సన్మానించారుతాండూరు హిందూ ఉత్సవ సమితి కోశాధికారిగా ఏకగ్రీవంగా రొంపల్లి సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కురుమసంఘం, ఆర్యవైశ్య సంఘం, ఇతర సంఘాల నాయకులు సన్మానించారు. ఆదివారం తాండూరు మండలం బాస్పల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రొంపల్లి సంతోష్ కుమార్‌ను సన్మానించారు .కాంగ్రెస్ పార్టీ యువనాయకులు రాజు మిత్ర బృందం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రొంపల్లి సంతోష్ కుమార్ హిందూ ఉత్సవ సమితికి పేరు తెచ్చే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రొంపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ అందరి ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహాకారంతో హిందూ ఉత్సవ సమితికి సహాకారం అందిస్తానని అన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్ ఆగస్టు 11 (జనంసాక్షి):** ఉప్పల్ మార్కెట్ వద్ద గల జిల్లా పరిషత్ సెకండరీ హై స్కూల్‌లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమం నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో మాత్రల పంపిణీ చేస్తామని, 1-19 సంవత్సరాలున్న వారంతా ఈ మాత్రలు వేసుకోవాలని సూచించారు. పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి, రక్తహీనతను అధిగమించేం దుకు, రోగనిరోధక శక్తి పెంచేందుకు ఇవి దోహదపడతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ, ఉమా గౌరీ , స్కూల్ హెడ్ మాస్టర్ అశోక్ , డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి ,డి ఐఓ కౌశిక్ , ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌశిల్యా గారు ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్ల విడుదల కోరుతూ బీఆర్ఎస్‌వి మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ!




**ఓయూ ఆగస్టు 11 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో స్కాలర్షిప్ల విడుదల కోరుతూ సెప్టెంబర్ 19న నిర్వహించనున్న మహాధర్నా పోస్టర్ను బీఆర్ఎస్వ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు సోమవారం ఆవిష్కరించారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## జ్ఞాపకార్థంగా ఐదువేల రూపాయల నగదు అందజేత



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** తనతల్లి జ్ఞాపకార్థంగా ప్రధమ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గంలోని 38 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మొదటి రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఐదు వేల రూపాయల నగదును వంకాయల నారాయణరెడ్డి , కుటుంబ సభ్యులు అందజేశారు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సం దర్భంగా ఈ నగదును విద్యార్థులకు అందజేయాలని కోరారు ప్రతి ఏటా తన తల్లి జ్ఞాపకార్థంగా పదో తరగతి ఫలితాల్లో మొదటి రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఇలాగే ఐదు వేల రూపాయల నగదును అందజేస్తామని తెలిపారు...

## మక్త వెంకటాపూర్ మైసమ్మ బోనాలు



**చౌడాపూర్ ఆగస్టు 11 (జనంసాక్షి):** ఈరోజు చౌడాపూర్ మండల కేంద్రంలో మక్త వెంకటాపూర్ తండాలో మైసమ్మ బోనాల సందర్భంగా అమ్మవారికి తండా వాసులు సకాలంలో వర్షాలు కురవాలని అమ్మవారికి మహిళలు బోనమెత్తి మొక్కలు మొక్కుకున్నారు పాడి పంటలతో ప్రజల ందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలు అమ్మవారికి మొక్కులు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సిటిఓ రామచందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్,గ్రామ పెద్దలు వెంకటయ్య, మాజీ జెడ్పిసి రాందాస్, చౌడాపూర్ మండల బీసీ సంఘాల అధ్యక్షులు కృష్ణ, రవి, కిషన్ నాయక్, మేగ్య నాయక్, గ్రామ ప్రజలు ఈ వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇండస్ వ్యాలీ స్కూల్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**కొడంగల్,ఆగస్టు11(జనంసాక్షి):** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఇండస్ వ్యాలీ పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం రెండు సార్లు ఈ కార్యక్రమం జరుపుకుంటారని అన్నారు.ఇది ప్రధానంగా 1-19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలలో నులిపురుగుల నివారణ కోసం, పోషకాహార లోపం మరియు ఇతర ఆరోగ్య సమస్యల నివారణ కోసం అల్బెండజోల్ మందులను పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ సులోచన, అనిత, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను అందజేశారు.

## నూలి పురుగులను నివారిద్దాం



**షాబాద్, ఆగస్టు 11(జనంసాక్షి):** ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్తు కోసం నూలి పురుగులను నివారిద్దాం అని ఎంపీడీవో అపర్ణ, వైద్యాధికారి ప్రభాకర్, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, వైద్యాధికారి ప్రభాకర్ తో కలిసి విద్యార్థులకు నూలి పురుగుల మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... నూలి పురుగులు కడుపులో ఉండటంతో పిల్లలు తినే ఆహారంలోని పోషకాలను అవి గ్రహించి రక్తహీనతను కలగజేస్తాయి, దీంతో పిల్లల్లో చురుకుదనం తగ్గిపోయి బలహీనంగా తయారవుతారు. కడుపు నొప్పికి ప్రధాన కారణం నూలి పురుగులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, పిహెచ్‌సి సూపర్వైజర్ మెర్గిన్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ రజతోత్సవాల పోస్టర్లు, కరపత్ర లను ఆవిష్కరించిన

- మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పి.నరహరి



**హయత్ నగర్, ఆగస్టు 11 (జనంసాక్షి) :** ఆరోగ్యవంతమైన సమసమాజ స్థాపనకై మిత్రుల సంఘటితం తో స్థాపించిన ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ రజతోత్సవ సేవలు అభినందనీయమని సీనియర్ ఐ.ఏ.ఎస్ ఆఫీసర్, మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పి.నరహరి అన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ 25 వసంతాల కార్యక్రమాల పోస్టర్లు కరపత్రాలను హైదరాబాద్ లో ఆవిష్కరించి రజతోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ పి.నరహరి మాట్లాడుతూ 2000 నుండి ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రయాణం రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యా, వైద్యం, ఆరోగ్యం, యువత, పర్యావరణం, ఆత్మహత్యల నివారణ, స్వయం ప్రతిపత్తి, స్వావలంబన తదితర అనేక అంశాలపై 25 సంవత్సరాలుగా నిరంతర కార్యక్రమాలు చేపడుతుండటం హర్షనీయమని వారు పేర్కొన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ రజతోత్సవ వేడుకల (2000బి2025) ను పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాలలోని 25 వేల మందికి ఉపయోగపడేలా, 25 జిల్లాల్లో, 25 అంశాలపై, 25 సంస్థలతో కలిసి, 25 నెలల పాటు నిరంతర సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో గర్వకారణం అని వారు కొనియాడారు. అంతే కాక 25 మందికి జాతీయ అవార్డులను అందజేయడం గొప్ప కార్యమని, ప్రభుత్వం నుంచి ఇటువంటి సామాజిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తోడ్పాటు ఉంటుందని వారు తెలిపారు. ఆరోగ్య మిత్ర వ్యవస్థాపకులు ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ కరోనా కష్ట కాలం లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ తెలంగాణలోని 33 జిల్లాలు, 189 రోజులపాటు 28, 600 కిలోమీటర్లు బైక్ యాత్ర చేసి, 2680 చోట్ల ఉచిత వైద్య శిబిరాల ద్వారా సుమారు 8 లక్షల మందికి ఉచితంగా హోమియోపతి కరోనా వ్యాధి నిరోధక మందులు పంపిణీ చేశామని వారు తెలిపారు. ఎక్స్ ప్రెస్ రైలలో సాధారణ భోగిల పెంపు పై దేశవ్యాప్త ప్రధాన మంత్రికి కోటి ఉత్తరాల ఉద్యమాన్ని చేపట్టి, ఈరోజు ప్రతి ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో నాలుగు సాధారణ భోగిలను సాధించిన ఉద్యమానికి ఆరోగ్యమిత్ర నేతృత్వం వహించిందని వారు పేర్కొన్నారు. ఆత్మహత్య లపై గత 20 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో నిరంతరం చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇప్పటివరకు 28 మందిని ఆత్మహత్య చేసుకోకుండా కాపాడగలిగామని, తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ గారీ ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణలోని ప్రతి జిల్లాలో పోలీసు వారికి ఆత్మహత్యల పై సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని వారు తెలియజేశారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ రజతోత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరూ సహకరించి, ప్రోత్సహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్. నోముల వెంకటేశ్వర్లు, సంస్థ వివిధ జిల్లాల కన్వీనర్ లు గద్దె వెంకట్రామయ్య, పాగాల రంజిత్ కుమార్, భేతి వెంకటేశ్వర్లు, దామోదర్, సహజ, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**యాచారం, ఆగస్టు 11 (జనంసాక్షి):** యాచారం మండల కేంద్రంలోని జోవియల్ హైస్కూల్, పుడమి పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనమంతా కలిసి దేశానికి రక్ష అంటూ విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్న సప్లై కాంట్రాక్టులను చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వం



**శామీర్ పేట్ (జనంసాక్షి):** ప్రభుత్వ గురుకుల కళాశాల, పాఠశాలలో గత కొన్ని ఏండ్లుగా కాంట్రాక్టు పద్ధతిన విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో తెలంగాణ గురుకుల కాంట్రాక్టు మేడ్చల్ జిల్లా సప్లై అసోసి యేషన్ దారులం కృషి చేశామన్నారు.సోమవారం రోజు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, డిఆర్‌డిఏ మైనరిటీ వెల్ఫేర్ అధికారి కాంతమ్మకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ.. కొన్ని ఏండ్లుగా కష్ట నష్టాలకు ఓర్చుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించామన్నారు. ప్రభుత్వం కొందరు బడా కాంట్రాక్టర్లకు వత్తాసు పలికి మమ్మల్ని తొలగించడానికి కుట్రలు పన్నడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా మా చిన్న కాంట్రాక్టర్ల కుటుంబాలు రోడ్డున పడకుండా పాటు పడా లని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకుల కాంట్రాక్ట్ అసోసి యేషన్ మేడ్చల్ జిల్లా సప్లై దారులు గోడ వెంకటేష్ యాదవ్, కనుకుంట్ల విజయ్ కుమా ర్, పిన్నింటి ప్రవీన్ రెడ్డి, పలంచ అశోక్, టి.సురేష్, పవన్ యాదవ్, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్ల బక్కలయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు




**హయత్‌నగర్, ఆగస్టు 11 (జనంసాక్షి):** హయత్‌నగర్ పరిధి రాఘవేంద్ర కాలనీ లోని గౌతమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత దొడ్ల వెంకటయ్య తండ్రి కీర్తిశేషులు దొడ్ల బక్కలయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, ఫైర్ స్టేషన్ ఎస్.ఐ యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్రమంలో తలాసేమియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గౌతమి పాఠశాల మైదానంలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దొడ్ల వెంకటయ్య స్వయంగా రక్తదానం చేయడంతో పాటు, అనేక మంది పాల్గొని తలాసేమియా బాధితులకు సహాయపడేలా రక్తాన్ని దానం చేశారు. అనాథ శరణాలయాలను సందర్శించి, సబ్బులు, పప్పులు, దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడం లో సహకరించిన గౌతమి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు దొడ్ల వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**షాబాద్, ఆగస్టు 11(జనంసాక్షి):** రోడ్డు దాటుతున్న క్రమంలో ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ నందు చోటుచేసుకుంది. షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల మేరకు బీహార్ రాష్ట్రానికి చెందిన మొహమ్మద్ బారిక్ (29) మొహమ్మద్ జహీద్ (24) ఇద్దరు అన్నదమ్ములు, పది రోజుల క్రితం జీవనోపాధి కొరకు మండల పరిధిలోని నాగరగూడ కు చేరుకొని ఒక హోటల్లో పనిచేస్తూ అక్కడే ఉండేవారు, శనివారం మొహమ్మద్ బారిక్ సాయంత్రం సమయంలో మద్యం దుకాణానికి వెళ్లి తిరుగు ప్రయాణ సమయంలో రోడ్డు దాటుతున్న క్రమంలో షాబాద్ నుండి అతివేగంగా వస్తున్న టీఎస్ 07 జే క్యు 3859 నెంబరు గల ద్విచక్ర వాహనం ఢీకొట్టగా చేతులకు, తలకు బలమైన గాయాలు తగిలి రక్తస్రావం జరుగుతుండగా అటుగా గుర్తించిన వ్యక్తులు వెంటనే తన సోదరుడైనటువంటి జహీద్ కు సమాచారం అందించడంతో వెంటనే 108 అంబులెన్స్ లో హైదరాబాదులోని ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించి వైద్యం అందిస్తుండగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఇట్టి విషయంపై మొహమ్మద్ జహీద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అతి వేగంగా వాహనం నడిపి ప్రమాదానికి కారణమైనటువంటి వ్యక్తిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకుంటాము అని షాబాద్ పోలీసులు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్దే తన అంతిమ ధ్యేయం



3.81 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సుదర్శన్ నగర్ కాలనీలో చేపట్టనున్న వరదనీటి కాలువ నిర్మాణపు పనులకు, భాగ్యలక్ష్మి కాలనీ పేస్ 2 లో 47 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు, 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో శిల్పా గార్డెన్ కాలనీలో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులకు పిఎసి చైర్మన్ అరికెపూడి శంకుస్థాపన గావించారు. అంతేకాకుండా 88 లక్షల రూపాయల అంచనా వ్యయంతో వెంకటేశ్వర నగర్ కాలనీలో సిసి రోడ్డు పనులకు, 41 లక్షల రూపాయలతో సెంట్రల్ పార్క్ ఫేజ్ 2 లో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులు, రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో క్యాంప్లెట్ కాలనీ మసీదు బండ చౌరస్తా వద్ద కుడికుంట చెరువుకు నిర్మించ తలపెట్టిన వరదనీటి కాల్వ పనులకు, శ్రీ మారుతి నగర్ కాలనీలో 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులు, 34 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిఎంసి లేఔట్ లో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులు, గచ్చిబౌలి ఇందిరానగర్ కాలనీ పరిధిలో 1.85 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వరద నీటి కాలువ నిర్మాణపు పనులకు రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికపూడి గాంధీ శంకుస్థాపన గావించారు. ఈ క్రమంలోనే 1.15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రాజరాజేశ్వరి కాలనీలో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు, ఓయు కాలనీలో 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు, 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పార్క్ అవెన్యూ కాలనీలో చేపట్టనున్న సిసి రోడ్డు పనులు, హనీఫ్ కాలనీలో 65 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులు, ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ కాలనీలో 80 లక్షలతో, ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీలో 72 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు, దుర్గం చెరువు గేటు వద్ద 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు, దర్గా సాయి నగర్ కాలనీలో 20 లక్షల రూపాయలతో, 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గచ్చిబౌలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణపు పనులకు, 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిద్ధిక్ నగర్ లో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులకు అరికెపూడి గాంధీ శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుండి శేర్లింగంపల్లి ప్రజలు తనను ఎంతో ఆదరాభిమానాలతో ఆశీర్వదిస్తూ వస్తున్నారని, శేరిలింగంపల్లి ప్రజలంటే తనకు ప్రత్యేక అభిమానం అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికై గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1650 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్రమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎన్ని నిధులనైనా వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తానని అరికెపూడి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న కోట్ల రూపాయల నిధులతో నూతనంగా రోడ్లు, మౌలిక సదుపాయాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ పరిధిలోని ఆయా కాలనీల అభివృద్దే ధ్యేయంగా అనేక కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని, ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని అరికపూడి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని, తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని, ఎందుకోసం పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీలో పర్యటిస్తానని, అయ్యా ప్రాంతాలలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేశారు. నియోజకవర్గ పరిధిలో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, యుజిడి నిర్మాణము పనులు అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి మార్గాలను అన్వేషిస్తున్నామని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ ధీమాను వ్యక్తంచేశారు. రోడ్ల నిర్మాణాన్ని దశల వారిగా చెప్పటి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, అదేవిధంగా ఏచిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలా శేరిలింగంపల్లి ప్రజలకు అందుబాటులో ఉంటానని, అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# దంచి కొట్టిన వర్షం

కొట్టుకుపోవడంతో బురాన్ పూర్ నుండి మదనపల్లికి రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో వికారాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. గడచిన 24 గంటల్లో కురిసిన వర్షపాతం ఆధారంగా 77.2 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెరువులు,కుంటలు,వాగుల దగ్గరకు వెళ్ళరాదు అన్నారు.పలు గ్రామాల్లో పత్తి పంటలు నీట మునిగిపోయాయి.

**తాడు సహాయంతో వాగు దాటిన ఎన్కేపల్లి వాసులు**

మండల పరిధిలో సోమవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షాలకు ఎన్కేపల్లి నుండి పొడిచారులకు వెళ్లే రోడ్డుపై వాగు ఉధృతంగా ప్రవహించింది. గ్రామానికి చెందిన కూలీలు నాటు వేసేందుకు ఉదయం వెళ్ళగా తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చే సమయంలో వాగు ఉధృతి తగ్గకపోవడంతో చేసేదేమీ లేక గ్రామస్తులు తాడు సహాయముతో కూలీలను వాగు దాటించి గ్రామానికి సురక్షితంగా చేర్చారు.రోడ్డు మంజూరైన పనులు ప్రారంభించక పోవడంతో ఇబ్బందికరంగా ఉందని వెంటనే పనులు ప్రారంభించాలని బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నవీన ఆదర్శ హైస్కూల్లో రక్షాబంధన్ సంబరాలు



**కొడంగల్ ,ఆగస్టు 11( జనం సాక్షి) :** కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ హైస్కూల్ లో సోమవారం విద్యార్థులకు రక్షాబంధన్ సంబరాలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టుకుంటూ నేను నీకు రక్ష నివు నాకు రక్ష అని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఫౌండర్ డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ మాట్లాడుతూ రక్షాబంధన్ అంటే అన్నా చెల్లెల అనుబంధం తెలియజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సంతోష, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇల్లు కూలి కడేద్దు మృతి



**బషీరాబాద్,ఆగస్టు 11(జనం సాక్షి) :** బషీరాబాద్ మండలం పరిధిలోని క్యాద్గిరా గ్రామంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇల్లు కూలి కాడెద్దు మృతి చెందింది.పూర్తి వివరాలలోకి వెళితే క్యాద్గిరా గ్రామానికి చెందిన రైతు మహమ్మద్ అహ్మద్ కాడెద్దులతో వ్యవసాయం చేసి రాత్రి వర్షం కురవడంతో తను ఉంటున్న ఇంట్లోనే కాడెద్దులను కట్టేశాడు,రాత్రి కురుస్తున్న భారీ వర్షానికి అమాంతంగా ఇల్లు కూలి ఎద్దుపై పడటంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఆ రైతుని ప్రభుత్వం ఆదుకోవాలని,రైతే రాజు అంటున్న మన రాష్ట్రంలో, వ్యవసాయం చేస్తున్న రైతును ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నాడు.

### వ్యవసాయ కార్మిక సమస్యల పరిష్కారానికి

# నిరంతరం పోరాడాలి

### బికేయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు



**రాజేంద్రనగర్,ఆగస్టు11(జనం సాక్షి) :** కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలతో వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి కార్మికులను సంఘటిత పరిచి ఉద్యమాలు నిర్వహించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఓ హోటల్ సమావేశ మందిరంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమితి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ 11 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు గ్రామీణ పేదలకు చేసిందేమీ లేదన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను దోచి పెడుతుందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12, 000 ఇస్తామన్న పథకాన్ని హామీని వెంటనే అమలు పరచాలన్నారు. ఎన్నికల హామీలను అమలు పరచకపోతే ప్రజల విశ్వాసాన్ని కోల్పోతారని హెచ్చరించారు. కాంతయ్య ప్రసంగిస్తూ డిమాండ్స్ సాధనకై సెప్టెంబర్ 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాలన్నారు. మోతె లింగారెడ్డి, తాటి వెంకటేశ్వర్లు బుద్ధుల జంగయ్య, సృజన్ కుమార్, యేసయ్య, బాబు, ఎస్. లక్ష్మయ్య,బి. నరసింహ పాండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేట,దుద్యాల మండలాల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

బొంరాస్ పేట, ఆగస్టు 11( జనం సాక్షి): విద్యార్థులలో నులిపురుగుల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు మండల వైద్యాధికారి హేమంత్ కుమార్ తెలిపారు. సోమవారం మండలాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1 నుండి 19 ఏళ్లు నిండిన పిల్లలందరికీ మాత్రలు వేయడం జరిగింది.మాత్రలు వేసుకొని విద్యార్థులకు ఈనెల 18న మళ్లీ వేయడం జరుగుతుందన్నారు.

**ఉప ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన గన్నేపాగ నర్సింగ్ రావు**

**మొయినాబాద్ ఆగస్టు11జనం సాక్షి :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు కొనసాగతం పలికిన మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గన్నెపాగ నర్సింగ్ రావు మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని 33/11 కెవి సబ్ స్టేషన్ శంకుస్థాపనకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా గన్నేపాగ నర్సింగ్ రావు మాజీ ఉపసర్పంచ్ జయరాం రెడ్డి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు.

## విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి



**మొయినాబాద్ ఆగస్టు11జనం సాక్షి :** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ముర్తూజ గూడ సమీపంలో చిలుకూరు, నాగిరెడ్డిగూడ, నవాబ్ పేట్ మండలం నారేగూడెంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ (33/11 KV) సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఈ కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఎమ్మెల్యే డిప్యూటీ సీఎంకు శాలువావేసి, పుష్పగుచ్చంతో ఘన స్వాగతం పలికారు. మొయినాబాద్ మండలంలో మంజూరైన 80 (25 KV) ట్రాన్స్ఫార్మర్ లను రైతులకు అందజేశారు. అనంతరం మొయినాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ముషరఫ్ అలీ ఫరూకీ, ప్రజాప్రతినిధులు, అధికారులు,మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.